
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
09 అక్టోబర్ 2025



## ట్రాఫిక్ ఉల్లంఘన


### అతిక్రమించిన 24 మందిపై కేసులు నమోదు, జైలుశిక్ష



**రాజేంద్రనగర్, అక్టోబర్8(జనం సాక్షి) :** శంషాబాద్ అర్జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు అతిక్రమించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025న ట్రాఫిక్ నేరాల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై మొత్తం 24 కేసులు నమోదు చేసి రూ.44500 మొత్తం జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వ్యక్తులపై 10 రాజేంద్రనగర్ స్పెషల్ న్యాయస్థానం నందు హాజరు పరచగా వారికి జైలు శిక్ష, జరిమానా విధించారు. శంకర్ కి , 2 రోజుల సాధారణ కారాగార శిక్ష 2000 జరిమానా క్రిష్ణ కి , 3 రోజుల సాధారణ కారాగార శిక్ష రూ.2500 జరిమానా సురేష్ కుమార్ కి, 3 రోజుల సాధారణ కారాగార శిక్ష 2500 జరిమానా, చెన్నైయ్య కి, 1 రోజు సామాజిక సేవ 2000 జరిమానా ,శ్రీనివాస్ కి 1 రోజు సామాజిక సేవ 2000, రామ్ మాణిక్ రెడ్డి కి , 1 రోజు సామాజిక సేవ 2000 మంది కి డ్రంక్ అండ్ డ్రైవింగ్ కింద జరిమానా మొత్తం 16000 విధించింది. 9 కేసులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా జరిమానా మొత్తం 13500 జరినామ విధించింది. 2 మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి రూ.2000 జరిమానా విధించారు.

## బాకీ కార్డుల పేరుతో బీఆర్ఎస్ కొత్త నాటకం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
### పదేళ్లు అధికారంలో ఉండి ఏంచేశారని ప్రశ్న
### స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు



**యాచారం, అక్టోబర్ 08 (జనం సాక్షి) :** బాకీ కార్డుల పేరుతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం రోజున ఆయన ఆంధ్రప్రభతో మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఇచ్చారని, అవన్నీ అమలు చేశారో లేదో చెప్పాలని నిలదీశారు. ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని ఉద్దేశంతోటే ఇస్తారన్నారు. మిగులు రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్న క్రమంలో పాలనలో కనీసం రెండేళు పూర్తికాకుండానే తమ ఉనికి కోసం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 22 నెలల కాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రుణ మాఫీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, సుమారు 60 వేల ఉద్యోగ కల్పన, రేషన్ కార్డుల పంపిణీ హామీలు అమలు అవుతున్నాయని, మేనిఫెస్టోలో లేని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకం సైతం అమలు జరుతుందని, ఈ పథకాలు బీఆర్ఎస్ నాయకులకు కూడా లబ్ధి పొందారని. అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే ఎలా?

నాడు జర్నలిస్ట్ గౌరీ లంకేష్ మొదలుకొని.. నేడు సుప్రీంకోర్టు సీజేఐ వరకు..

ప్రశ్నిస్తున్న వారిపై కొనసాగుతున్న దాడులు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

షాద్ నగర్ పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

మెయిన్‌లో..



## విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన



**రాజేంద్రనగర్, అక్టోబర్8(జనం సాక్షి) :** విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆదేశాలతో విద్యార్థులకు చైతన్యం కల్పిస్తున్నామని ఏసిపి ట్రాఫిక్ శంషాబాద్ పి. నాగభూషణం, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ లు పేర్కొన్నారు. బుధవారం శంషాబాద్ పట్టణం పెద్దషాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు ట్రాఫిక్ ఏసిపి ఇన్స్పెక్టర్ఎస్.ఐ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ట్రాఫిక్ నియమాలలో ఎడమ చేతి వైపు నడవడం, హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించటం త్రాగి వాహనాలు నడపొద్దని తల్లిదండ్రులకు చెప్పాలని మైనర్లు వాహనాలు నడపొద్దని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం పెద్దషాపూర్ రోడ్డుపై విద్యార్థులకు ట్రాఫిక్ విధులపై అవగాహన కల్పిస్తూ వారితో ట్రాఫిక్ విధులు ఎలా ఆపాలి తర్వాత జీబ్రా క్రాసింగ్ మీద పాదాచారులు వెళుతున్నప్పుడు వాహనాలు నిల్పటం అదేవిధంగా విహెచ్ఎఫ్ సెట్ వాడకం వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను పై ట్యాబ్ ద్వారా ఫోటో తీసి చలానా జనరేట్ చేయటం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గురుకుల్ విద్యా సంస్థను కాపాడాలి

### కొమ్మిడి మహిపాల్ రెడ్డి



**ఘట్కేసర్ ,అక్టోబర్,08 (జనం సాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లోని పురాతన గురుకుల్ విద్యాసంస్థ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. పేదలకు విద్యను అందించేందుకు బన్సీలాల్ వ్యాస్ జీ ఉన్నతమైన ఆశయంతో గురుకుల్ ను స్థాపించగా ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి గత కొన్ని దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. విద్యా శాఖ, దేవాలయ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేక గురుకుల్ నిర్వహణను గాలికి వదిలివేయడం తో 27 ఎకరాల స్థలం చుట్టూ ప్రహారి గోడ, ఫెన్సింగ్ లేక ఆక్రమణకు గురవుతుంది. రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. కొందరు గంజాయి తాగడం, మద్యం తాగి సీసాలు, కవర్లు ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. విద్యాలయంలో మద్యం, గంజాయి తాగుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రైవేట్ కార్యక్రమాలు, ఇతర వ్యక్తులను గురుకుల్ లోకి అనుమతించడం వల్ల విద్యాసంస్థ అభాసు పాలవుతుంది. గురుకుల్ ధ్యాన మందిరం, తరగతులు, పురాతన భవనాల అరుగుల మీద ఇష్టానుసారంగా మద్యం తాగుతూ మాంసం తిని వ్యర్థాలు పడేస్తున్నారు. మున్సిపల్, విద్యా, దేవాలయ, రెవెన్యూ, పోలీసు అధికారులు గురుకుల్ ను కాపాడాలి.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

### అక్షరను అభినందించిన ఎస్.సి, ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**హైదరాబాద్, అక్టోబర్ 8 (జనంసాక్షి) :** నగరానికి చెందిన యాతాకుల అక్షర మెడికల్ రెండవ దశ నీట్ కౌన్సిలింగ్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించి కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తన కార్యాలయంలో అక్షరను సన్మానించి, ఆమె తల్లిదండ్రులైన అశోక్ – ఉపేంద్రలను అభినందించారు. అక్షరను భవిష్యత్తులో సమాజానికి, ముఖ్యంగా పేదలకు సేవ చేయగల డాక్టర్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. అక్షర తల్లిదండ్రుల కల నిజమవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేసిన వెంకటయ్య, ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మల్లారెడ్డి వైద్య కళాశాలలో మెడికల్ సీటు సాధించిన అక్షరను యూసఫ్ బాబు, జగదీశ్వర్ రెడ్డి, గుండం రాజా మహేందర్ రెడ్డి, అన్నారెడ్డి కృష్ణ రెడ్డి తదితరులు మరియు బంధువులు, సన్నిహితులు స్నేహితులు అభినందించారు.

## ఓయూ పీఎస్ పరిధిలో యువకుడి అనుమానాస్పద మృతి



**ఓయూ అక్టోబర్ 08 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అరణ్యంలో ఎండి ఖాజా అనే యువకుడి మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది. ఖాజా పుట్టుకతో మూగవాడని, గత నాలుగు రోజులుగా కనిపించకుండా పోయాడని పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎల్ఓ సి అందజేత



**కేశంపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి) :** మండల పరిధిలోని భోధునం పల్లి గ్రామానికి చెందిన వడ్ల లీలావతి కి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. లీలావతి కి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం తరఫున సహాయం అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కోరగా స్పందించిన ఎమ్మెల్యే రెండు లక్షల 50 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించినట్టు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల పాండు , పిప్పళ్ళ శేఖర్ , చాకలి మల్లేష్, కుమ్మరి నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రజలకు శుభవార్త



**ఉప్పల్ అక్టోబర్ 08 (జనంసాక్షి):** ఉప్పల్ పరిధి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కావేరీ 0నగర్ కాలనీ డ్రైనేజీ పునరుద్ధరణకు రూ. 39.70 లక్షలు, సాయి బాబాకాలనీకి రూ. 19.37 లక్షలు, శేషసాయి నగర్ ఈగిల్ రెసిడెన్సీ మార్గానికి రూ. 63.80 లక్షలు, భరత్ నగర్- శ్రీరామ కాలనీకి రూ. 32.10 లక్షలు, శాంతినగర్ సత్యనగర్ కాలనీకి రూ. 38.00 లక్షలు, స్వరూప్ నగర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 85.00 లక్షలు మంజూరు చేశారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నాచారం (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో బుధవారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కార్పొరేటర్ ల తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారీ లక్ష్మారెడ్డి చెక్కులను దాదాపు 224 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం కూడా ఇస్తే బాగుంటుందని అన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదలకు ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తాసిల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్ , గీత ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్లెక్సియా అవగాహనతో ప్రతి బిడ్డకూ విజయావకాశం:మనీషా

**మల్కాజిగిరి,అక్టోబర్ 8 (జనంసాక్షి):** ప్రపంచ డిస్లెక్సియా దినోత్సవం సందర్భంగా, డిస్లెక్సియా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డిస్లెక్సియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్లెక్సియా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు మనీషా మాట్లాడుతూ, డిస్లెక్సియాపై సరైన అవగాహన కలిగి ఉంటే, ప్రతి బిడ్డకు విజయం సాధించే అవకాశం ఉంటుంది,విద్యను సులభతరం చేసేందుకు ట్యాబ్ లు ఉపయోగపడతాయని,డిస్లెక్సియాతో బాధపడుతున్న పిల్లలకు విద్యను మరింత సులభతరం చేసేందుకు మరియు ఆకర్షణీయంగా మార్చేందుకు అసోసియేషన్ కృషి చేస్తోందని మనీషా తెలిపారు. ఇందులో భాగంగా, అభ్యాస కేంద్రాలకు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో కూడిన 50 లెనోవా ట్యాబ్ లను విరాళంగా అందజేశామని అన్నారు. డిస్లెక్సియా అనేది చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను ప్రభావితం చేసే ఒక నిర్దిష్ట అభ్యాస లోపమని,దీనికి తెలివితేటలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.సరైన మద్దతు ఉంటే పిల్లలు కూడా ఇతరుల మాదిరిగానే నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో, టోటల్ సొల్యూషన్స్ రిహాబిలేషన్ సొసైటీ టాబ్లెట్ల రక్షణ కోసం నాణ్యత కలిగిన కవర్లను అందించింది. అంతేకాక, కెఎం ఐటీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రత్యేకంగా లెర్నింగ్



సాఫ్ట్‌వేర్ మరియు గేమ్‌ను అభివృద్ధి చేసిందని మనీషా వివరించారు. ఈ సాధనాలు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, అభ్యాసాన్ని మెరుగుపరుస్తాయని ఆమె తెలిపారు.డిస్లెక్సియా ఉన్న పిల్లల పట్ల విద్యాసంస్థలు మరియు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను ఆమె ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ అవగాహన కార్యక్రమంలో టోటల్ సొల్యూషన్స్ రిహాబిలేషన్ సొసైటీ సెక్రటరీ పూజ జనైర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర చిరస్మరణీయం : రాజేష్ రెడ్డి

- ఘనంగా మెట్లకుంట ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాశీపతి పదవీ విరమణ కార్యక్రమం

**బొంరాస్ పేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర చిరస్మరణీయమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం మెట్లకుంట ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాశీపతి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కాశీపతిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మండల విద్యాధికారి హరిలాల్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఉపాధ్యాయ వృత్తిలో కాశీపతి అందించిన సేవలు అమోఘమైవన్నారు.ఉద్యోగ నిర్వహణలో ఉపాధ్యాయుడు చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు సాధించి పెడతయన్నారు.అనంతరం పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ మాట్లాడుతూ మొదటి నుండి పీఆర్టీయూలోనే కాశీపతి కొనసాగుతూ ఆయన సంఘం బలోపేతానికి అందించిన సేవలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు హరిలాల్,విజయ రామారావు,రాంరెడ్డి,వెంకట్,రాష్ట్ర ఉపాధి



హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,పిఆర్టియు ఆయా మండలాల అధ్యక్షులు అనిల్ కుమార్,నరేందర్,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్,తపస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య,విశ్రాంత ఉపాధ్యాయుడు రాధాకృష్ణ, జిహెచ్ఎంలు శ్రీహరి రెడ్డి,రవీందర్ గౌడ్,టీవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి,ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,శ్రీహరి,మేరాజ్,పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు భక్తులపై నిరంతరం ఉండాలి

- అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు

**తాండూరు అక్టోబర్ 8 (జనంసాక్షి):** అయ్యప్ప స్వామి ఆశీస్సులు భక్తులపై నిరంతరం ఉండాల ని ఆలయ కమిటీ సభ్యులు స్వామివారిని వేడుకున్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో మరియు భజనలు సంకీర్తనలతో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం అయ్యప్ప స్వామి వారం సందర్భంగా అన్నదానం చేయించాలని ఒక దృఢ సంకల్పంతో భక్తులు శశికళ నిరంజన్ గౌడ్ స్వామి కూమారుడు నరేష్ గౌడ్ కూతురు ధన్విత గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణ సమర్పకులుగా వారు నిలిచారు. వారికి,వారి, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆయు ,ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలతో, తుల ,తూగాలని, నిండు నూరేళ్లు ,ఆయుఆరోగ్యాలతో, వర్ధిల్లాలి అని మణికంఠ స్వామి సేవకు అంకితం కావాలని, ఆ మణికంఠ స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.



## కాలనీవాసుల సమస్యలకు పరిష్కారం చూపుతాం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 8(జనంసాక్షి):** కిషన్ ప్రసాద్ కాలనీలోని మౌలిక వసతుల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో ఆమె అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించి డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ దీపాల పరిస్థితిని పరిశీలించారు. కాలనీవాసులు ఎప్పుడో వేసిన డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని రోడ్లపై నీరు నిల్వవుతోందని, దీపాలు వెలగక చీకటిగా మారుతోందని వివరించారు. శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రశాంతి, శేఖర్, ఇమ్రాన్ తదితర అధికారులు, కాలనీవాసులు బాలరాజు, లోకేష్, సునీల్, అశోక్, మల్లికార్జున్, రామచందర్, రాజేందర్, రాజకుమార్, రాములమ్మ, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్,, సాజిద్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పెట్టుబడుల మోసంపై మోమిన్‌పేట్ సీఐ హెచ్చరికలి



**మోమిన్ పేట అక్టోబర్ 8 (జనంసాక్షి):** మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబ్‌పేట్ మండల ప్రజలకు హెచ్చరికగా ఒక ముఖ్య సమాచారం. నవాబ్‌పేట్ గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులు సైబర్ మోసాలకు గురైనట్లు ఫిర్యాదులు చేసారు. బాధితులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో "ఇన్వెస్ట్ చేస్తే అధిక లాభాలు వస్తాయి" అనే ప్రకటనను చూసి నమ్మి ఆన్‌లైన్ ద్వారా మొత్తం రూ.6 లక్షలు పెట్టుబడి పెట్టగా, డబ్బు తిరిగి రాక మోసానికి గురైనట్లు తెలిసింది. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కూడా ఒక గేమింగ్ అప్లికేషన్ ద్వారా "ఇన్వెస్ట్ చేస్తే డబ్బు వస్తుంది" అనే నమ్మకంతో పెద్ద మొత్తంలో నష్టపోయాడు. ఈ ఘటనలపై మోమిన్‌పేట్ సీఐ జి. వెంకట్ తక్షణ చర్యలు తీసుకుని, ఫిర్యాదులను సైబర్ క్రైమ్ అధికారులకు 1930 హెల్ప్‌లైన్ ద్వారా పంపించారు. తద్వారా బాధితుల డబ్బు నిలిపివేయడానికి అవసరమైన చర్యలు ప్రారంభమ య్యాయి. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. ఈ సందర్భ ంగా సీఐ జి. వెంకట్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ చెప్పారు సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి యాప్‌లలో తెలియని వ్యక్తులు లేదా అనుమానాస్పద వెబ్‌సైట్ల ద్వారా పెట్టుబడులు పెట్టవద్దు. 'తక్కువ సమయం లో ఎక్కువ లాభాలు' అనే వాగ్దానాలకు లోబడకండి. ఇలాంటి మోసపూరిత లింకులు ద్వారా వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ఇవ్వడం వలన ఆర్థిక నష్టం కలగవచ్చు. ప్రజలు ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవలసిందిగా, అలాగే మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



**హయత్ నగర్, అక్టోబర్ 08 (జనంసాక్షి):** నల్లగొండ పట్టణంలో మంగళవారం కళా శాలకు బయలుదేరిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతు న్న మైనర్ బాలికను అత్యాచా రం చేసి, హత్య చేసిన నిందితు లు గడ్డం కృష్ణ ,మధు లను సత్వరం విచారణ జరిపి కఠినం గా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ డిమాండ్ చేశారు. బాధితు రాలి తల్లిదండ్రులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇంటర్, డిగ్రీ కళాశాలలో కౌన్సిలింగ్ సెషన్స్ ఏర్పాటు చేసి బాలికలు ప్రేమ పేరుతో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలియజేశారు. షీ టీమ్స్, మహిళా సేఫ్టీ నంబర్లను ఉపయోగించుకోవాలని, రోజు రోజుకు పెరుగుతున్న మహిళల, పిల్లలపై అత్యాచారాలు, లైం గిక నేరాల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కోవాలని, హింస నిరోధక చట్టాలకు విస్తృత ప్రచారం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### సుప్రీంకోర్ట్ లో చీఫ్ జస్టిస్ పై దాడిని

## తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన

- అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం
- దాడికి పాల్పడిన వ్యక్తినీ కఠినంగా శిక్షించాలి



**కొడంగల్ ,అక్టోబర్ 08 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై కోర్టులో బూటు విసిరిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ భారత రాజ్యాంగాన్ని అవమానించే ఈ చర్యని వ్యతిరేకిస్తూ కొడంగల్ పట్టణ కేంద్రంలో గాంధీ నగర్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్తూ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,మాజీ సర్పంచ్ అంజద్,మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద భౌతిక దాడికి ప్రయత్నం అనేది ఉన్మాద చర్య ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు దేశం న్యాయ వ్యవస్థ గౌరవం పై జరిగిన దాడిలా చూడాలని అన్నారు.దాడి చేసిన వ్యక్తి తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో భార్యను హత్య చేసిన భర్త

**చేవెళ్ల, అక్టోబర్ 08 (జనంసాక్షి):** వైవాహిక జీవితాన్ని కొనసాగించడానికి ఇష్టపడటం లేదని ఆమె విశ్వాసాన్ని అనుమానించిన భర్త చున్నీతో ఉరి వేసి ఫెన్సింగ్ ఇనుప కడ్డీతో తలపై మోది హత్య చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని ఆలూరు అనుబంధ గ్రామం వెంకన్నగూడ గ్రామానికి చెందిన బుడగ జంగయ్య డ్రైవర్ గా పని చేస్తూ సంగారెడ్డి జిల్లా పటాన్ చెర్ ఆర్సీపురం ఎల్ఐజీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. 15 సంవత్సరాల క్రితం మొదటి భార్య ఉండగానే అదే ప్రాంతానికి చెందిన వానరాశి రజిత(30)ను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం భర్తను వదిలేసి వేరేచోట ఉంటుంది. సంవత్సరం తర్వాత ఆచూకీ తెలుసుకొని భర్త సర్ది చెప్పడంతో మొదటి భార్యతో కలిసి ముగ్గురు ఉన్నారు. కొన్ని రోజులకే మళ్లీ వారితో చెప్పకుండా వెళ్ళిపోయింది. రజిత ఆచూకీ దొరకడంతో సోమవారం ఆమె తీసుకొని స్వగ్రామం వెంకన్నగూడ గ్రామానికి వచ్చాడు. మూడు రోజులుగా ఆమెను తనతో కలిసి ఉండేందుకు ఒప్పించే ప్రయత్నం చేశాడు. గ్రామంలో ఓ పెద్దమనిషి వద్ద పంచాయతీ పెట్టారు. అక్కడ కూడా ఆమె అతడితో కలిసి ఉండేందుకు ఒప్పుకోలేదు. దీంతో ఆమె పై పగ పెంచుకొని హత్య చేసేందుకు పూనుకున్నాడు. మంగళవారం సాయంత్రం బైకుపై ఇద్దరు చిట్టెంపల్లి గేటు వద్దకు వెళ్లి మద్యం తీసుకొని గ్రామ శివారులో ఇద్దరు కలిసి మందు తాగారు. రాత్రి 12 గంటల సమయంలో ఇద్దరు మధ్య గొడవ జరిగింది. భర్త చున్నీతో భార్య మెడకు చుట్టి హత్య చేశాడు. అంతేకాకుండా అక్కడే ఉన్న సిమెంట్ బండరాయితో, ఇనుప కడ్డీతో తలపై బాదాడు. అనంతరం మొదటి భార్యకు వాట్స్ ఆఫ్ ఫోటోలు పంపించాడు. కూతురికి తల్లిని హత్య చేసినట్లు వీడియో కాల్ చేసి చూపించాడు. కొద్దిసేపటికి పోలీస్ స్టేషన్ కి వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు అతడిని సంఘటన స్థలానికి తీసుకువెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
- రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి.



**దోమ అక్టోబర్ 08 (జనంసాక్షి):** దోమ ఎస్ జి గార్డెన్స్ లో జరిగిన దోమ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రజలకు బాకీ ఉన్న హామీలను బాకీ కార్డు రూపంలో ప్రజలందరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను మోసం చేసి అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని మహేష్ రెడ్డి తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను పరిగి నియోజకవర్గంలో ఎగరవేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపును ఇచ్చిన మహేష్ రెడ్డి.

### కార్మికుల హక్కుల కోసం నిరంతరం

### పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాము

**– కార్మిక నాయకుడు రవి సింగ్**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (జనంసాక్షి) :** కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బిఆర్‌టియు కార్మిక సంఘం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని నాసిన్స్ ల్యాబ్ కంపెనీలో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఇరువురు ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ కాంట్రాక్టర్ వద్ద నుండి రావలసిన నగదును ఇప్పించారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామికవాడ లోని నా సెన్స్ ల్యాబ్ కంపెనీలో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ లో రాజకుమార్, నవీన్ లు గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఉద్యోగం మానేశారు. అయితే కార్మికులకు రావాల్సిన వేతనం ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బంది పెడుతున్నారని తనకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు కార్మికులకు వేతనాలు ఇవ్వ కుండా, వారికి రావలసిన ఇలాంటి చేకూరకుండా అడ్డుకుంటే తాను న్యాయపరంగా వారికి రావలసిన హక్కులను సాధించు కునేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.



### తిరుమల తిరుపతి దేవస్థానంలో

### వికారాబాద్ జిల్లా భక్త బృందం ప్రదర్శన

**బొంరాస్ పేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో బుధవారం వికారాబాద్ జిల్లాకు చెందిన భజన మండలి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం వారు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివకుమార్, ఆంజనేయులు,రామయ్య,వెంకటమ్మ,ప్రేమలత,జయమ్మ,రామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### ఇండిపెండెంట్ అభ్యర్థిగా జడ్పీటిసి బరిలో బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జయ




**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** జిల్లేడు చౌదరి గుడా జడ్పిటిసి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బిసి సేన నాయకురాలు జయ పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లేడు చౌదరి గూడ మండలానికి మహిళా జడ్పి టిసి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలవడం సంచలనం రేపుతుంది తను రాజకీయంగా ముం దుకు వస్తున్నందుకు మండల మహిళా మణులు స్వాగతిస్తున్నారు. తను బరిలో దిగడం వలన దీటైన పోటీ నెలకొంటుందని చర్చ మొదలైంది.

## గెలుపే లక్ష్యంగా బి.ఆర్.ఎస్ నాయకులు పని చేయాలి



**దోమ అక్టోబర్08 (జనంసాక్షి):** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దోమలో ఏర్పాటు చేసిన తెరాస పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను గురించి ప్రజలకు పూర్తిగా వివరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అంతేకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని చెబుతూ,కాంగ్రెస్ బాకీ పత్రిక ను మహేష్ రెడ్డి విడుదల చేశారు. రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో మన ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పరిగి నియోజకవర్గంలో అత్యధిక స్థానాలను గెలవాలని, తెరాస పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. పట్టణాల్లో, గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దొంగ హామీలను ప్రజలకు వివరించి, అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం వచ్చిన సమయంలో వారిని నిలదీసి అడగాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.

# రుద్రారం గ్రామంలో పత్తి పంటపై నానో యూరియా పిచికారీ

- పంటల పరిస్థితిని సమీక్షించిన వ్యవసాయ అధికారులు





**కొడంగల్, అక్టోబర్ 08 (జనంసాక్షి):** కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన రైతు బొందెంపల్లి కిష్టప్ప పొలంలో పత్తి పంటపై ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం నుంచి పంటను రక్షించేందుకు నానో యూరియా పిచికారీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి తులసి రుద్రారం, అంగడి రాయిచూర్ గ్రామాల పత్తి పొలాలను సందర్శించి, పంటల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

**నానో యూరియా యొక్క ముఖ్యమైన ప్రయోజనాలు:** తక్కువ మోతాదులో ఎక్కువ పోషక ప్రభావాన్ని కలిగిస్తుంది – 500 మి.లీ బాటిల్ ఒక్క ఎకరాకు సరిపోతుంది. పంటలలో నత్రజని శోషణ శాతం 80% వరకు పెరుగుతుంది. రసాయన యూరియా వాడకాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పంటలు ఆకులు, కొమ్మల పెరుగుదల ద్వారా మంచి దిగుబడి ఇస్తాయి. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తుంది. వానల వల్ల పంటలు దెబ్బతినకుండా, నానో యూరియా వంటివి సమయానుకూలంగా వాడితే రైతులు తక్కువ ఖర్చుతో మంచి దిగుబడిని పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారిణి తులసి మేడంతో పాటు ఏఈఓలు రుద్రారం క్లస్టర్ శ్రీపతి రెడ్డి, అంగడి రాయిచూరు క్లస్టర్ పావని రైతులు పాల్గొన్నారు.

## ముంతాజ్ బేగం వైద్య సహాయానికి సీఎం నిధి చెక్కు అందజేత



**ఘట్కేసర్ ,అక్టోబర్,08 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని 16 వ వార్డ్ లో నివసించే ముంతాజ్ బేగం అనారోగ్యం కారణంగా, ఆరోగ్యం సరిగా లేకపోవడం తో ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న సందర్భంగా వైద్యానికి అయ్యే ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి సహాయంతో అప్లై చేయడం తో వారికి రూ. 46000 లు చెక్కును మైనార్టీ నాయకులు జామ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్ (అనుభాయ్) ముంతాజ్ బేగం కుమారుడు కలీంకు అందజేయడం జరిగింది.

## దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుంది...

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్

మహేశ్వరం,అక్టోబర్8(జనంసాక్షి): దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ అన్నారు. బుధవారం మహేశ్వరం మండలంలోని అమీర్ పేట్ గ్రామంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...రాజ్యాంగ హక్కులు రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. ఓట్ చోరీ ఉద్యమాన్ని గడపగడపకు తీసుకెళ్లినందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్



కృష్ణా నాయక్,వైస్ చైర్మన్ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి,బొక్క జంగారెడ్డి,కాకి ఈశ్వర్,ఆవుల యాదయ్య,అంజయ్య ముదిరాజ్,చంద్రమోహన్,రాజు, పలువురు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్ జెడ్పీటిసి బరిలో లింగంపల్లి రాజశేఖర్ రెడ్డి ..!!

**నవాబు పేట్ అక్టోబర్ 8 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలవేళ నవాబు పేట్ మండలంలో రాజకీయ వేడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ స్థానాన్ని జనరల్ రిజర్వ్ చేయడంతో బిజెపి జడ్పిటిసి అభ్యర్థిగా లింగంపల్లి రాజశేఖర్ రెడ్డి బరిలో సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. బిజెపి పార్టీ ప్రతిష్టానం తనను విశ్వసించి అవకాశం ఇస్తే తప్పకుండా గెలిచి చూపిస్తానన్నారు. మండలం లో బిజెపి పార్టీ తరపున మూడుసార్లు బిజెపి పార్టీమండల ఉపాధ్యక్షునిగా రాజశేఖర్ రెడ్డి చేసిన అనుభవం ఉందని ప్రజాసేవ నా దేహమని ఆయనతెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ వారి సమస్యలపై తన గలం వినిపిస్తానని స్పష్టం చేశారు. ప్రజలతో ఏకమై పనిచేసేయువ నాయకత్వం అవసరమని అన్నారు. రాజకీయాలు ప్రజాసేవకు వేదిక కావాలని తెలిపారు.



## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఊరట

# అల్వాల్‌లో బీజేపీ సంబరాలు

**అల్వాల్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం సామాన్యుడికి ఊరట కలిగించిందని అల్వాల్ బీజేపీ నాయకులు పేర్కొన్నారు. దసరా%–%దీపావళి పర్వదినాల సందర్భంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. నూనె, పేస్ట్, సబ్బు, మిఠాయిలు, దుస్తులు, బైకులు, కార్లపై జీఎస్టీ తగ్గింపుతో సాధారణ ప్రజల జీవనంలో ఆర్థిక భారాన్ని తగ్గించిందని నాయకులు అన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా బీజేపీ కార్యకర్తలు అల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్లికార్జున గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాధవ్, అనిల్ యాదవ్, ఉదయ్, మొయి సుజాత, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పోతున్నాము-గతంలో ఇచ్చిన మార్జిన్ ఇవ్వండి

### చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్



**మల్కాజిగిరి,అక్టోబర్ 8(జనంసాక్షి):** పేపర్ లో వచ్చే రేటుకు మాకు ఇచ్చే మార్జిన్ కు చాలా తేడా ఉంటుంది కాబట్టి, పెద్ద కంపెనీల యాజమాన్యాలు గతంలో ఇచ్చిన మార్జిన్ ను ఇవ్వాలని మల్కాజిగిరి చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. వినాయక నగర్ లోని చికెన్ షాప్ గోదాము దగ్గర మల్కాజిగిరి చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వారి సమస్యలపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కస్టమర్లు పేపర్ రేట్లు చూయించి, మా దగ్గర చికెన్ ను కొనుగోలు చేస్తున్నారు కావున, మాకు పెద్ద కంపెనీలు ఇచ్చే మార్జిన్ ను తగ్గించడం ద్వారా చిన్న చిన్న చికెన్ షాప్స్ పెట్టుకొని దాని మీద ఆధారపడుతున్నటువంటి మేము నష్టపోతున్నామని, దీనిని గమనించి పెద్ద కంపెనీల యాజమాన్యాలు మాలాంటి చిన్న చికెన్ షాప్స్ పెట్టుకున్న వాళ్లను దృష్టిలో పెట్టుకుని గతంలో ఇచ్చిన మార్జిన్ నే మాకు ఇవ్వాలని మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి లు కోరారు. తాము ఇప్పటి పరిస్థితుల్లో ఎటువంటి లాభం లేకుండానే వ్యాపారం చేస్తున్నామని,చికెన్ ధరలు పెరిగినా, తగ్గినా లాభాలు మాత్రం కంపెనీలకే వస్తున్నాయి కానీ నష్టాలు మాత్రం చిన్న షాపు వాళ్లకు వస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో మా బ్రతుకులు చాలా కష్టంగా మారాయన్నారు. అనంతరం జి రాజు మాట్లాడుతూ.. నష్టం రాకుండా ఉండే విధంగా చికెన్ ధరలు నిర్ణయించి, ప్రభుత్వం లేదా సంబంధిత కంపెనీలు మార్కెట్ పరిస్థితులను పరిశీలించి సరైన ధరలు ప్రకటించాలని, ఒకే ధర విధానంను పాటించి,మారుతున్న పరిస్థితులలో, మార్కెట్ ఒత్తిళ్లు ఎంత ఉన్నా అందరూ ఒకే ధర కు చికెన్ అమ్మే విధంగా కంపెనీలు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లు ధరలు తగ్గించడం, పెంచడం చేయవద్దని, పేపర్ రేట్ విధానం వల్ల నష్టాలు వస్తున్నాయని,పేపర్ లో ఒక రేట్ చూపిస్తారు. కానీ ఆ రేట్ కి కంటే తక్కువ ధరకు మార్కెట్ లో అమ్మమని ఒత్తిడి వస్తుంది. దాంతో మా లాభం మొత్తం పోతుందని, గతంలో కంపెనీ వారు పేపర్ రేట్ కంటే 10 రూపాయలు తక్కువగా ఇచ్చారని, అప్పుడు మా వ్యాపారాలు కొంత బాగుపడ్డాయి. అలాంటి విధానం మళ్లీ అమలు చేస్తే, మాకు కొంత ఊరటనిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్ నరేష్, ట్రెజరర్ కన్నా, నరేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, ఇదాయిత్, ఖాసీం, రాజేష్, ఆరీఫ్, అజయ్ గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంట పురపాలక సంఘ పరిధిలో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని దేవరయంజాల్ కండ్లకోయ గ్రామాల సరిహద్దు వద్ద రోడ్డు విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన, ఇటీ వల కురిసిన భారీ వర్షాలకు దేవరయంజాల్ లోని నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమీషనర్ రంగనాథ్ పరిశీలించి, ఆక్రమణకు గురైన నాళాల పునరుద్ధరణ చేపట్టాలని, ఇరిగేషన్ విభాగము నుండి పూర్తి సర్వే రిపోర్ట్ వచ్చిన గొలుసుకట్టు చెరువుల యొక్క నాళాలు వాటి విస్తీర్ణం పై పూర్తి వివరాలు వచ్చిన తర్వాత ఇట్టి నాళాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుం దని తెలియజేశారు. ఈ సందర్భంగా దేవరయంజాల్ , మందా యిపల్లి, తూంకుంట లోని చెరువులను పరిశీలించి సంబంధిత అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఎంఎ న్ఆర్ జ్యోతి , శామీర్ పేట తహసిల్దార్ యాదగిరి రెడ్డి,ఇరిగేషన్ ఏ ఈ ప్రశాంత్, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.